పాపం కుంటేలుగాడు!

పులికంటి కృష్ణారెడ్డి

పోటీలో మొదటిబహుమతి రూ. 2000 పొందినకథ

కుంటేలుగాడు కుమిలి కుమిలి ఏడుస్తు న్నాడు.

తనలాంటి వాళ్ళవి కండ్లు కావు. ఆ కండ్లల్లో కారేదీ కన్నీళ్ళు కావు. ఆ సంగతి వాడికి తెలుసు.

అందుకే తన ఏడుపును వాడు గుండెలకే పరిమితం చేసుకుని ఏడుస్తున్నాడు.

కుంటేలుగాడి బాధ కుంటేలు ·డికే తెలుసు.

వాడి బాధను యితరులు పసికట్నారం -

"ఒరే! కుళ్ళబోతు నాకొడుకా! ఇదేం పో ౨ యిద్దిరా నీకు? ఇట్లా ఎవుడైనా ఆలోచిస్తాడ ? పోనీ, ఆలోచించినా యిట్లా పనిచేస్తాడా? ౯ ౨ కున్నోడికి చేసుకున్నంత!-చేజేతుల చేసుకుని ౯ నికి అనుభవించక తీర్తిందా?" అని దెప్పి ౨ ౨ పొడస్తారు.

అందుకే వాడు లోలోపల కుమిలి క ుమిలి ఏడుస్తూనే ఉన్నాడు!...

అదొక పల్లె!

ఎక్కడుందా పల్లె అంటే?- రాయలసీ ులో ఉంది. రాయలసీమ అంటే? రత్నాల ు.

ఇంగువ కట్టిన గుడ్డగా మిగిలిన ఆ రత్నాలసీమ విసిరేసిందా పల్లెను చీమలు దూరని చిట్టడవుల కవతలకి. ఆ కసితో అత్తమీద కోపాన్ని దుత్త మీద చూపినట్లుగా ఆ పల్లె ఒక్క తన్ను తన్నిందా వాడను పరుగు దూరానికి. ఆ వాడ మెడబట్టి మెత్తగా నెట్టిందా గుడిసెను వాడచివరకు!

రత్నాలసీమలో అది ఒక గుడిసె!

'ఎట్లా ఉంటుందో?' అని ఆశ్చర్యపడుతున్నారేమో? ఏముంది? నాలుగు రాతి కూసాలు. నాలుగు వాలుగు ఎనిమిది లేకపోతే ఎనిమిది ఎనిమిది పదహారు వాసాలు, రెండు మోపుల తాటి మట్టలు. కాకుంటే టెంకాయ కీతులు. వాటికీ నోచుకోలేకపోతే రెండు వాదెల బోద కసువు. రాతి కూసాల్ని సిమెంట్ పిల్లర్స్ అనుకుంటే ఆ పిల్లర్స్‌ను కలుపుతూ చుట్టూ మట్టిగోడ పెట్టే అది గుడిసె! రత్నాలసీమకే జాతి రత్నం!

అట్లాంటి గుడిసెలో మాకడు, మంగ దాదాపు పదేండ్లు సరసాలాడిందానికి సాక్షి! కుంటేలుగాడు.

మాకడు ప్రతిదినము తూర్పున పట పెగరక ముందే నిద్రలేస్తాడు. మంగ మాత్రం యింకా ఆ కుక్కిమంచానికే అతుక్కొని అట్లాయిట్లా పొర్లాడుతా ఉంటుంది. గుడిసె ముందర నాల్గు తడికెల్ని అడ్డదిడ్డంగా కట్టే అది ఆది పెరడు. ఆ పెరట్లో ఒక బాన. ఆ బానలో రాత్రి తెచ్చిపోసిన నీళ్ళ.గుక్కెడు నోట్లోపోసుకొని పుక్కిలించి ఉస్తాడు. గుడిసెలో 'ఎనుగాడి'కి వేలాడుతూ ఉట్టి. ఉట్టి మీద ఒక చట్టి. ఆ చట్టిలో రాత్రి మిగిలించిన రెండు పిడికిళ్ళ మెతుకులు. ఆ కూటిలో పోసిన నీళ్ల-కూట్నీళ్ళ! పిడికెడు మెతుకుల్ని పిడిచి ముంతలో వేసుకొని రెండు దోసిళ్ళ కూట్నీళ్ల



వంచుకొంటాడు ముంతను మూడుమట్లు తిప్పి గొంతులో పోసుకొంటాడు.

అప్పుడు లేచి మంగ సంకటి చిక్కాన్ని చేతి కందిస్తుంది. ఆ చిక్కాన్ని చంకలో తగిలించు కొంటాడు, కత్తి చేతపట్టి అడవికి బయలుదేరొతాడు.

మధ్యాహ్నానికి నిలువెత్తు కట్టెల మోపుతో తిరిగి వస్తాడు

ఆ కట్టెల మోపును ఆ పల్లెలోనో, పల్లెకు పరుగు దూరాన పేటలోనో అమ్ముకొంటాడు. మంగను కడప దాటనీకుండా గుట్టుగా కాపురం చేస్తున్నాడు.

ఒకనాడు మాకడు పుట్ట మీదెక్కి కట్టెలు కొట్టుకొంటున్నాడు. ఎక్కడ మాటేసి ఉణ్ణిందో ఒక పాము-కాటేసి పోయింది అక్కడికక్కడే నురుగులు కక్కుతూ 'హరీ!' మన్నాడు మాకడు.

అప్పుడు కూడా యిట్లా కుమిలికుమిలి యేడవ లేదు కుంటేలుగాడు!

కడపదాటనీకుండా కన్నుల్లోపెట్టి కాపాడు కుంటూ వుండిన మొగుడు పాము వాత పడేటప్పటికి మంగ మంచం వాత పడింది. ఒక్కగానొక్క నలుసు కుంటేలుగాడు. వాడికోసం ఎంత తొందరగా దిగాల్నో మంచం అంత తొందరగా దిగాలనుకొనింది. దిగింది. ఏడాది తిరగక ముందే ఓగింది-అయితే పాడె మీదికి.

అప్పుడు కూడా కుంటేలుగాడిట్లా కుమిలి కుమిలి యేడవలేదు!

తండ్రి చనిపోయినాడు. తల్లీ చచ్చిపోయింది. కడుపులో ఆకలిమాత్రం చావలేదు. బతుకుమీద ఆశ చావలేదు. ఈ స్థితిలో ఆ వయసులో ఎవరైనా చేసేది! చేయగలిగేది! ఒక్కటే పని. చేయి చాపడం. అయితే కుంటేలుగాడు చేయి చాపలేదు. చేతికొచ్చే కష్ట పడినాడు. ఆ ఊళ్ళో ఎవరేపని చెప్తే ఆ పని చేసినాడు. పెడ్తే తిన్నాడు. పెట్టకపోతే పస్తులు పడుకొన్నాడు.

అప్పుడు కూడా కుందేలుగాడిట్లా కుమిలి కుమిలి యేడవలేదు!

ఒకనాడు మిట్ట మధ్యాహ్నం కుందేలుగాడు గుడిసింటి గోడకానుకుని కూర్చున్నాడు. ఆ ఎండ పూట ఎందుకో వాడికి తెలియకనే వాడి వేంటి మీద వాడికి చూపు పడింది. ఒళ్లు కాస్త కండపట్టినట్టుంది. పిల్లిగడ్డం మొలిచింది. సన్నగా మీసకట్టు కూడా యేర్పడింది. 'ఇంకా వంగి వొకడి మోసే కింద నీళ్ళు తాగాల్నా?' అనుకొన్నాడు. ఆ తలంపుతో వాడి మెడ బిరుసెక్కిన్నంది. చూపులు గుడిసింటిని కలయ చూసినాయి.

చూస్తే ఏముంది?

చూరులో చెక్కిన మచ్చుకత్తి. గుడిసింటి 'ఎనుగాడి'కి తగిలించిన చిక్కం. ఈరెండు తండ్రి తనకోసం నిలబెట్టిన ఆస్తిపాస్తులు. బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకొని సింహాసనానికి వారసత్వాన్ని సాధించిన బాల మొగలాయి చక్రవర్తిలా కుందేలుగాడు ధీమంగా పైకి లేచినాడు. చూరులో కత్తిని ఒరనుండి లాగినట్టు లాక్కొన్నాడు. గుడిసె ముందర కూర్చుని ముష్టికొమ్మమీద సన్నని యిసుక పోసి నూరినాడు. కత్తివాదరను ఎడమచేతి బొటన వేలితో తడిమిచూచినాడు.

కత్తి మంచి పదునుమీద ఉంది!

కుందేలుగాడు అడవిలో జొరబడినాడు. వాడి చేతిలో మాకులు మోడులవుతున్నాయి. కత్తిచేతపడ్తే వాడికి కన్నూమిన్నూ తెలియడంలేదు. ఒకానొకదినం ఆ కన్నూమిన్నూ తెలియని దశలో కత్తిజారింది. కాలిగోటన్రవేలు కసక్కుమని తెగింది. తెగిందంటే అట్లాయిట్లాకాదు. కొమ్మనుండి విడివడిన రెమ్మలా వేరయింది. అమ్మా నాయన అల్లారు ముద్దుగా పెట్టుకొన్న మునిగాడి పేరును 'ఎనుగాడి' కెక్కించి ఊళ్ళో వాళ్ళంతా 'కుందేలుగాడు!' కుందేలుగాడు!' అన్నారు.

అప్పుడు కూడా కుందేలుగాడిట్లా కుమిలి యేడవలేదు.

కుందేలుగాడికి కాలివేలు కుంటయినా కాళ్లున్నాయి. ఆ కాళ్ళమీద నిలబడే శక్తి ఉంది కుందేలు గాడికి చేతులున్నాయి. ఆ చేతుల్లో శ్రమశక్తి ఉంది. కుందేలు గాడికి కడుపు ఉంది. తన శ్రమ శక్తితో కడుపు నింపుతూ ఉంది.

కుందేలుగాడికి మనస్సు ఉంది. ఆ మనస్సుకు కోరికలున్నాయి.

ఒకనాడు కుందేలుగాడు గుండెల్లో కోర్కెల్ని ముడేసుకొన్నాడు. ధైర్యాన్ని కూడగట్టుకొన్నాడు. దినానికొక్కరూపాయి బిళ్ళ వంతున దొంతిలోని అడుగు కడవలోదాచి పెట్టిన రూపాయి బిళ్ళల్ని మూట గట్టుకొన్నాడు. ఆమూట నెత్తి భుజాన పెట్టుకొన్నాడు. నేరుగా మన పెద్ద యింటికి నడిచాడు. అప్పుడు పెద్ద యింటిముందర వాకిట్లో మంచంమీద కూర్చుని ఊరి పెద్దలతో మంతనాలాడుతున్నాడు కుందేలుగాడు. భుజాన మూటదించి పినపెద్ద ముందర పెట్టినాడు.

"ఏందిరా అది కుందేలూ?" ఆప్యాయంగా అడిగాడు పినపెద్ద.

"ఓలి మాఁవా!"

"గేలిచేస్తుండావా?"

"లేదు మాఁవా!... నన్నొక యింటోణ్ణి సెయ్యమని అడుక్కొంటుండా!"

ఆ మాట చెవిని పడ తానే పకపక నవ్వాడు పినపెద్ద.

"ఒరే! వొలిస్తే పొట్టా! ఉంచితే నూకా? పొంవుండాదిరా నీకు? అందులో కుందేలుగాడివి. నీకెవురిస్తారా పిల్లను?"

పినపెద్ద మాటతో ఊళ్ళో పెద్దలు నవ్వందుకొన్నారు. ఇల్లెగిరి పోయేటట్టు విరగబడి నవ్వుతుండారు.

అప్పుడు కూడా కుందేలుగాడిట్లా కుమిలి కుమిలి యేడవలేదు!

ఒకానొక రోజు ఒకానొక వేళకాడ పినపెద్ద ముద్దుల కూతురు చెంగి వంచిన తలెత్తకుండా యిల్లు విడిచి నడిచింది. ఊరి చివర గుడిసెలో దూరింది కుందేలు గాడి ముందర నిలబడింది. వంచిన తలెత్తకుండానే, బొట్నేలు తొక్కి 'బొట్టు కట్టు మాఁవా!' అనింది.

కుందేలుగాడు ఎర్రోడి మాదిరి ఎగాదిగా చూచినాడు. ఎట్లా చూచినా ఎదట నిలబడింది పినపెద్ద ముద్దుల కూతురు 'చెంగే!' అని తెలిసరికి తెల్లమొగం వేసినాడు. ఎగిరి పడి ఏడడుగులు వెనక్కు జరిగినాడు. అక్కడ నిలబడి అటు ఇటు కలయ చూచినాడు. నిజంగా అది తన గుడిసే!- కలా? నిజమా? అని కలవర పడిపోతున్నాడు.

వేపపువ్వు గుమ్మడి పువ్వంత పెద్దది కాదు. రోజాపువ్వంత అందమయినదీ కాదు. సంపెంగ పువ్వంత నాజూకయినదీ కాదు. విప్ప పువ్వంత మత్తయినదీకాదు. అయితే యేమి చూచి తుమ్మెద ఆ చేదు పువ్వు చుట్టూ పరిభ్రమిస్తుంది?

ఈ రహస్యం అర్థం కాకుండా కుందేలుగాడు అయోమయంగా చూస్తూంటే- అందంగా నవ్వుతూ ఉంది చెంగి!

'కత్తిబట్టిన చెయ్యి తాళి పట్టుకోవడానికి తటపటాయిస్తుందే! నీ పాటానికి నా పాణం వుండాది మాఁవా' అనింది

పందిళ్ళులేవు. ఆ పందిళ్ళకు పచ్చని తోరణాలులేవు. మేళతాళాలులేవు. ఆకాశవాణిసాక్షిగా ... భూదేవిసాక్షిగా ... సూర్యచంద్రులసాక్షిగా ...మురులుముక్కోటి దేవతల సాక్షిగా- అనిచెప్పడానికి పదిమంది పెద్దలులేరు. వాళ్ళకు పప్పన్నమూ లేదు.

తడబడుతున్న చేతులతో కుందేలుగాడు చెంగి మెడలో మూడుముళ్ళువేసినాడు. మనిషిలో తడబాటే కానీ మనస్సులోలేదు మూడుముళ్లు గట్టిగా పడినాయి.

పిన పెద్ద తోక తొక్కిన త్రాచులా పైకి లేచినాడు. వాడవాడంతా ఒకటై పిన పెద్ద వెంట నిలబడింది. అది చూచి చెంగి కుందేలుగాడు ముందర నిలబడింది కండ్లల్లో నిప్పులు కక్కుతా ....పండ్లు పటపటా కొరకతా...పైట కొంగు

వేపపువ్వు గుమ్మడి పువ్వంత పెద్దదికాదు. రోజా పువ్వంత అందమయినదీకాదు. సంపెంగ పువ్వంత నాజూకయినదీకాదు. విప్ప పువ్వంత మత్తయినదీకాదు. ఏంచూసి తుమ్మెద ఆ చేదుపువ్వుచుట్టూపరిభ్రమిస్తుంది?



గొయ్యి

జూలో ఇద్దరు పనివాళ్ళు ఏడుస్తూ కనిపించారు యాదగిరికి.

"ఎందుకేడుస్తున్నారు?" అడిగాడు యాదగిరి.

"ఇవాళ ఓ ఏనుగు చచ్చిపోయింది" చెప్పారు వాళ్ళు.

"అలాగా... పాపం,!. అదంటే మీకు అంత అభిమానమా?" అడిగాడు యాదగిరి.

"కాదండి బాబూ! దాన్ని పాతేయడానికి గొయ్యి తవ్వే పని మాకు అప్ప చెప్పారు" అన్నారాపనివాళ్లు విచారంగా.

—కొమ్మినేని ప్రసాద్ (గుంటూరు)

సూరు మార్గాలు

"నిజానికి నేను రచయితను. 'డబ్బు సంపాయించడానికి సూరు మార్గాలు'అనే గ్రంథం రాశాను." అన్నాడు బిచ్చగాడు అప్పారావుతో.

"మరయితే ఇలా అడుక్కోవడం ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు అప్పారావు.

"సూరు మార్గాలలో ఇదీ ఒకటి" చెప్పాడు బిచ్చగాడు.

—కొమ్మినేని ప్రసాద్ (గుంటూరు)

ఈడ్చి నడుంవున చెక్కి కాశికామ్మోరులా నిలబడి 'నా మాంవ మింద సెయ్యిపడాలంటే నా శవం మింద మీరు నడిసిపోవాల్సిందే!' అని సవాలు చేసింది. ఇంట్లో గురుగు పువ్వులా పెరిగిన అమ్మాయి పులిపిల్లలా గాండ్రించేసరికి పిన పెద్ద పిల్లయినారు. పిన పెద్దే పిల్లయ్యేసరికి వాద మెడలు వాల్చింది.

కుంటేలుగాడు తలపైకెత్తినాడు.

ఇప్పుడు కుంటేలుగాడి కండ్లకు కాంతివచ్చింది కత్తికి పదును వచ్చింది. ఆ రోజుకూడా తూర్పున పటమెగిరింది. అయితే ఏదో కొత్తగా ఉంది

కుంటేలుగాడు కత్తిచేతి కందుకొన్నాడు చెంగి సంకటి చిక్కాన్ని చంకకు తగిలించ కొనింది. రాముడివెంట అడవికి బయలుదేరిన సీతమ్మలా 'పదమాంవా!' అనింది.

"నువ్వెక్కడికే?" అన్నట్లు వింతగా చూసినాడు కుంటేలుగాడు.

చెంగి ఆ చూపుల్ని చదవ గలిగింది.

"నీతో గూడా నేనూ ఒక మోపు కట్టెల తెస్తాను మాంవా! యేన్నీళ్ళకు సన్నీళ్ళు తోడయినట్లుంది గద మాంవా!"

"ఒసే పిచ్చిదానా! నేను బతికుండగా నీ తల్లో పువ్వులు పెడ్తానుగానీ, తలమింద కట్టెలమోపు పెట్టానంటే?"

ఆ మాట వింటానే చెంగి అట్లానే వాడి ఎద మీద వాలిపొయ్యింది. వాలిపోయిన చెంగిని వాడట్లానే గుండెలకు హత్తుకొన్నాడు.

"ఎదమింద ఎదబెట్టి కతలైప్తా పొయికోవాలంటే పెట్టి పుట్టుండాల. కన్నగసాట్లుపడి కట్టెల తెస్తేనే కడుపునిండేది. ఇట్లా వుండే దానికి మనకెట్లొచ్చేతేత కుదిరితింది?" అని గుండెలు కూ

పలుక్కొన్నట్లుంది. రెండు నిముషాల అనుభూతి లోనే ఆ గుండెలు బరువెక్కినాయి. బాధ్యత అట్లాంటిది మరి.

చెంగి చంకలో చిక్కాన్ని చేతికందుకొన్నాడు కుంటేలుగాడు.

"కట్టెలు లేకపోతే పొయ్యింది. నేను కూడా నీతో అడివికి వస్తా మాంవా!"

"ఈ పూట నేనడివికి పోబొయ్యేదిలేదే!"

"ఎందుకు మాంవా? నేను కూడ వస్తానన్నాననా?"

బదులు చెప్పకుండా కుంటేలుగాడు చిక్కాన్ని చిలుక్కు తగిలించినాడు. కత్తి చేతిలోనే ఉంది. గుడిసెదాటి బయటకి నడిచినాడు. ఇంతకు మునుపు ఎప్పుడూ చూడనట్లు గుడిసెను చూస్తూ నిలబడినాడు.

చెంగి యింతింత కండ్లతో వాణ్ణిచూస్తూ నిలబడింది.

కుంటేలుగాడు కత్తి నటుయిటు తిప్పి చూచుకొన్నాడు. వాడి పెదాలు కోడి కత్తుల్లా వంపులు తిరిగినాయి ఆ వంపులమింద కెంపులు పూసినాయి. అంతే! గుడిసింటి చుట్టూ మొలెత్తు పైగా

పెరిగిన ముండ్ల పొదలమీద పడినాడు. రెండు బార్ల పొద్దెక్కేటప్పటికి గుడిసింటిచుట్టూ సుద్దంగా చదరమయింది. అప్పుడంత బొగ్గు నోట్లోవేసుకొన్నాడు. కిరకరనమిలి రెండుసార్లటు యిటు తిమిడినాడు. అంత తొందరగానే మొగం కడుక్కొన్నాడు. తలకుచుట్టుకొన్న తువ్వాలుగుడ్డ విప్పి మొగం తుడుచుకొంటున్నాడు.

మొగంలో చిరునవ్వుల పువ్వులు పూస్తుంటే చెంగి ముంతలో సద్ది కలిపి చేతి కందించింది. తాగినాడు. గుడిసింట్లో మంచాన్నెత్తి వాకిట్లో వేసుకొన్నాడు.

కుంటేలుగాడు మంచం దారాల్ని బిగిస్తున్నాడు.

చెంగి పొయ్యి మీద ఎసరుబెట్టి సూకట్లో రాయీ రప్పా ఏరిపిస్తా ఉంది.

పొద్దు నడిమిట్ట కెక్కింది.

కుంటేలుగాడు మూరడుతుంటకట్టె చేతికందుకొన్నాడు. మంచానికి పట్టిన దుమ్ముధూళీ వదిలిపోవడానికి ఆ కట్టెతో దారాలమింద తట్టుతూంటే 'టంగ్ టంగ్' మని శబ్దం వస్తూ ఉంది. ఆమీదట మంచంమీదికి వంగి రెండు చేతులతో మంచం

నన్ను గురించి నేనే!

తన్నుగురించి తావే చెప్పుతుంటే తన్నుకున్నట్లుందని పెద్దలెవరో అంటూంటే విన్నాను. పెద్దలు అని- మనం విని- అంతా ఆచరణలో పెట్టాలంటే అసాధ్యమే అయినా సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తామనుకొంటూంటే ఆంధ్రభూమి సంపాదకులు నన్నుగురించి నన్నే చెప్పమన్నారు! ఏమని చెప్పను?

నాకు బొబ్బట్లు తినడమంటే యిష్టం. శాస్త్రీయ సంగీతం వినడమంటే యిష్టం. చిన్నదాని బుగ్గ కందితే యిష్టం. ఆమె తన్నితే యింకా యిష్టం! అని రాసుకొంటూ పోతే లోకం నవ్వుతుంది. నవ్వితే నవ్వనీ! నాకేంటి సిగ్గు? అని సరిపెట్టుకోగల ధైర్యం లేదు నాకు!

పోనీ, ఆకాశవాణి ఆదరణ, దూరదర్శన్ ప్రదర్శన, పత్రికల ప్రచురణ ఈ సిన్నోణ్ణి యింతోణ్ణి చేసినాయని చెప్పనా?

లేకుంటే-రాయలసీమలో చీమలు దూరని చిట్టడవుల్ని దాటి, వంకల్ని వాగుల్ని దాటిపోతే చక్కదనాల ముల్లె- ప్రకృతి వొడిలో ఒకపల్లె- ఆ చక్కదనం జన్మనిచ్చినదని చెప్పనా? అక్షరాల్ని నేర్పిందని చెప్పనా? అసలు జీవితాన్నే నేర్పిందని చెప్పనా?

దైహికంగా నేను భాగ్యనగరంలో వున్నా, మహానగరంలో వున్నా, పుణ్యభూమిలో వున్నా, నా మనసు మాత్రం ఆ పల్లె పరిసరాల్లోనే పరవశించి ఆడుకొంటూ ఉందని చెప్పనా?

అక్కడ నిరుపహతి స్థలం మూడంకణాల పూరిగుడిసె అనీ, రమణీ ప్రియదూతిక తెచ్చి యిచ్చు కప్పురవిడెం- అమ్మ అరచేతిలో పెట్టే సంకటి ముద్దనీ, ఊయెల మంచం కుక్కిమంచమనీ చెప్పనా?

పేదరికం పెంచిన ఆశ, ఆ ఆశలో అజ్ఞానం. విన్నప్పుడు హృదయం కదిలింది. కదలిన హృదయం కన్నీళ్ళు కార్చింది. ఆ కన్నీళ్ళకు అక్షర రూపమే కుంటేలుగాడి కథ. ఆ కథ ఆంధ్రభూమి సంపాదకుల్ని కూడ కదిలించింది. కృతజ్ఞుణ్ణి!

—పులికంటి కృష్ణారెడ్డి

దారాల్ని కిందికి అదిమినాడు అదిమినంత వరకు కిందకివెళ్ళి వదిలితే మళ్ళీ పైకొస్తున్నాయి దారాలు-ఫోమ్‌బెడ్‌లాగా!-తృప్తిగా నవ్వు కొన్నాడు.

చెంగి కెలికిన సంకటి ముద్దలు పొగలు కక్కుతున్నాయి.

కుంటేలుగాడు మంచాన్నెత్తి గుడిసెలో వేసినాడు. ఆ మంచం మీద యిద్దరు ఎదురెదురుగా కూర్చున్నారు. ఇద్దరి మధ్యలో ఒకటే కంచం-యింకొక్క కంచం కొనుక్కునే వరకు. ఆ కంచంలో యింతకు మునుపు అయిదేళ్ళే! ఇప్పుడీయిదయిదు పదేళ్లు అనుకోనట్లుగా పెనవేసుకొంటున్నాయి. పెరుకులాడుకొంటున్నాయి పెరుక్కొన్న ముద్దను యింకొకరికి పెడుతున్నాయి. రెండు గుండెలకు నాలుగు జన్మాల అనుభూతి!

కుంటేలుగాడు పైకి లేచినాడు. కత్తి చేతికందుకొన్నాడు. బయటికి నడిచినాడు. రంగి అట్లానే ఆ మంచం మీద వాలింది. దాని మనసు పూలపల్లకీలో తేలినట్లు తేలిపోతూ ఉంది.

"చాటడు వడ్లు ఆరబొయ్యొచ్చు నా మావ గుండెల మింద, మూట నూగులు ఒక మూలకు సాలవు నా మావ యీపు మింద, మహామహా మాకులే పెళపెళా నేలకొరిగిపోతాయి నా మావ సేతి ముందర. అందరూ మహా సక్కనైనోళ్ళయినట్టు నా మావను 'కుంటేలుగాడు! కుంటేలుగాడు!!' అంటారే!- ఒక యేలు కుంటిదయితే అయింది. మణుసు కుంటిదిగాదులే!"

సద్దిలో ఊరుబిండి నంజుకున్నంత కమ్మగా సాగిపోతూంటే ఆలోచనలు చెంగికి ఎప్పుడు కంటి మీద రెప్పపడ్డిందో తెలియదు.

'దప్'మన్న శబ్దంతో ఎగిరిపడి లేచింది. చూస్తే మొయ్యలేంత బందారాకు మోపు గుడిసె ముందరేసినాడు మావ ఎందుకో? ఏమో? అనుకుంటానే ముంతలో నీళ్ళు తెచ్చి యిచ్చింది ముంత చేతికందుకొన్నాడు. అటువంటి సమయాల్లో మునుపెప్పుడూ చేతికందని అనుభవం, తియ్యని అనుభూతి, మురిపెంగా చూస్తూ ఒక్క గుక్కలో ముంతడు నీళ్లు ఖాళీ చేసినాడు ముంతను చెంగి చేతికిచ్చినాడు. బందారపు మోపు విప్పినాడు పెరట్లో తడికెలకు చీమలు దూరనంతా చిక్కంగా చెక్కినాడు.

మావ మణుసు పసిగట్టిన చెంగి ముసిముసిగా నవ్వుకొనింది.

ఆ తరువాత కుంటేలుగాడు అటుయిటు చూచి పాత సంచి పట్టనొకటి చేతికందుకొన్నాడు పీలికలు పేలికలుగా చింపుతున్నాడు. 'ఈ మణిసి కేంవన్నా పిచ్చిగిచ్చి పట్టిందాబ్బా?' అని ఆశ్చర్యంగా చూస్తూ ఉంది చెంగి. చింపిన గోనె పట్ట పీలకల్ని చేతికెత్తుకున్నాడు. గుడిసింటి తలుపు సందుల్లో కూరుతున్నాడు.

చెంగి కిలకిల నవ్వుతూ ఉంది.

"నవ్వితే నవ్వుకో! నాకేంవి"అన్నట్లుగా ఎర్రమట్టిని గొజ్జుగొజ్జుగా కలుపుకొన్నాడు సందులకు కూరిన సంచిపట్టల మీద పూసినాడు. మట్టిరంగు తలుపు చెక్క రంగు దాదాపు ఒకటిగా కలిసిపోయినాయి. తలుపు మూస్తే చిమ్మచీకటి.

అమాంతంగా వాటేసుకొని ముద్దులలో ముంచెత్తింది చెంగి!

కన్నవాళ్లు కన్నెత్తి చూడడంలేదు వాడకో వాళ్ళు సీడపడితే నిప్పులు కక్కుతున్నారు. అయినా వాళ్ళకు చీమ కుట్టినట్లనిపించలేదు. 'నాకు నువ్వు, నీకు నేను. మనకు మనం. మనమే లోకం!' అనుకొంటున్నారు.

ఈ తృప్తిలో ఆనందంలో ఏడాది గడిచింది చెంగి నీళ్ళు పోసుకుంది.

కుంటేలుగాడి కుశాల అంతా యింతా కాదు. కనపడిన పుట్టకు, చెట్టుకు రాతికి రప్పకు మొక్కుతున్నాడు. 'రొండూ రొండట్లాయేరుజేసి తల్లీబిడ్డను సల్లంగా కాపాడు సాంవీ!' అని ముడుపులు కడుతున్నాడు.

చెంగి నీళ్ళాడింది.

పుట్టింటివాళ్ళు పురుడు పొయ్యడానికిరాలేదు. కాళ్ళావేళ్ళాపడి బ్రతిమలాడినా వాడలో మంత్రసాని మెడ మూడు తిప్పులు తిప్పింది.

పండంటి మగబిడ్డను చేతికిచ్చి చెంగి చెయ్యిజారిపోయింది.

అప్పుడుకూడా కుంటేలుగాడిట్లా కుమిలి కుమిలి ఏడవలేదు.

వరదడికిప్పుడు ఆరేడ్లు. ఈ ఆరేండ్లల్లో కుంటేలుగాడి తిప్పలు వాడికే తెలుసు.

ముంతడు నీళ్ళతో ఒళ్ళు కడిగేవాటం తేలియదు. గుక్కెడు పాలు తాగిపించే వైనము తెలియదు. బ్రతిమలాడినా పినపెద్ద మాటకు భయపడి వాడలో పలికే దిక్కులేదు ఈ పల్లె ఆ పల్లె తిరిగి కొంతకాలం ఆవు పాలు తెచ్చి పోసినాడు. ఆవుపాలు దొరక్కపోతే పేటకు పొయ్యి బుడ్డీపాలుదెచ్చి పోసినాడు. పొద్దస్తమానము బతుకు వాడితోనే సరిపోతూవుంది. గుడిసింట్లో వాడితోనే కూర్చుంటే కడుపు ఊరికేఉండమంటే ఉంటుందా? ఒక్క చంకలో చిక్కం. యింకొక చంకలో వరదడుగా అడవికి బయలుదేరేవాడు. అక్కడ యే చెట్టు కొమ్మకో పైగుడ్డతో ఉయ్యాల కట్టేవాడు. ఆ ఉయ్యాల్లో వరదుణ్ణి పడుకోబెట్టేవాడు. తాను అడవిమిందపడేవాడు. కొమ్మమిందకి త్తిపడేకుందికి 'క్యార్'మని అరుపు. ఆ ఏడుపు చెవిని పడేసరికి పరుగులమింద వచ్చేవాడు. బిడ్డను చేతి కందుకొని సుతారించేవాడు. మళ్ళీ పడుకోబెట్టి వెళ్ళి కత్తి చేతికందుకొంటే-రెడ్డొచ్చే మొదలాడు వ్యవహారమే ఒక్కమోపు కట్టెలు కొట్టుకునే కుందికి ఒక్కొక్కరోజు పొద్దు గూట్లో పడేవి. ఈ బతుకింకొద్దురా తండ్రీ అనిపించేది.

అనుకుని

"కాఫీ అనుకుని ఈఆముదం తాగెయ్యేరా" అంది అన్నపూర్ణ అయిదేళ్ళ రాముతో.

"పోసీ... కాఫీ తీసుకురామ్మా..ఆముదం అనుకుని తాగేస్తాను" అన్నాడు రాము.

—కొమ్మినేని ప్రసాద్ (గుంటూరు)





డెత్ బెడ్

"మీ తాతయ్య డెత్ బెడ్ మీదున్నాడని లీవ్ పెట్టావు కదా; ఇప్పుడెలా వున్నాడు?" అడిగాడు ఆఫీసర్ అనంతరావ్.

"ఇంకోసారి లీవుకి పనికొస్తాడండి" చెప్పాడు కుమార్.

—ఐ. ఎ. విక్టర్‌బాబు (రాజమండ్రి)

(పోటీ (ఆఫీసరు గుమస్తా)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

అప్పుడుకూడా కుంటేలుగాడిట్లా కుమిలి కుమలి యేడవలేదు.

ఒకనాడు పొద్దు తిరుగుతున్న వేళ. అందాక యేడ్చి యేడ్చి వరదుడప్పుడే అట్లా కిన్ను మూసినాడు. అదే అదననుకొన్నాడు. వాడు లేచేటప్పటికి ఎట్లయినా మోపు కట్టెలు కొట్టుకోవాలనుకున్నాడు. కత్తి చేరికించుకొన్నాడు. ఆదరా బాదరా కట్టెలు కొట్టుకుంటున్నాడు.

ప్రతినెల కుంటేలుగాడు కొంత మొత్తాన్ని ఫారెస్టువాళ్ళకు మామూలుకింద ముట్ట చెబుతున్నాడు. అందువల్ల ఫారెస్టు గార్డుకానీ, వాచర్ కానీ వాడిజోలికి రారు. అయితే ఆరోజు ఉన్నట్లుండి స్పెషల్ బీటోళ్ళు వచ్చినారు. వాళ్ల కనుచూపు దూరంలో కనిపించగానే పారిపొయ్యేవాడే. పరుగెత్తినంతదూరం పరుగెత్తి ఏ చెట్టు చాటునో, ఏ పుట్ట మాటునో లేదా ఏ పొదమాటునో తల దాచుకొంటే పట్టుకొనేదానికి వాళ్ళబ్బతరంగాదు. కానీ పిల్లోడొకడున్నాడు. వాడిమాటతలచుకొంటూ, 'ఏంచెయ్యాలా?' అని తటపటాయిస్తుంటే వాళ్లు ఒక్క లగువులోవచ్చి అదుముకొన్నారు 'నడు స్టేషన్' కన్నారు. కాళ్ళా వేళ్ళాపడి బ్రతిమిలాడితే, 'ఈ వెధవనంతదూరం తీసకపోవడమెందుకు?' అంటూ రెక్కలు విరిచి చెట్టుగట్టి గొడ్డును బాదినట్టు బాదినారు ఆ రంపుతో వరదడు ఎగిరిపడి లేచినాడు. వాడు ఆరున్నొక్కరాగాన్ని, అలా పిస్తుంటే 'నీచావు నువ్వు చావు నాకొడకా!'అంటూ 'స్పెషల్ బీటోళ్ళు' వెళ్ళిపోయినారు.

ఏడుస్తున్న బిడ్డను ఓదార్చవలెనని 'తండ్రి. తండ్రి రాలేదే' అని బిడ్డ నడిమిట్టన మండుతున్న సూర్యుడిలా వాళ్ళ గుండెలు మండుతున్నాయి. కుంటేలుగాడు చేతులకు కట్టినకట్లు తెంపుకోవాలని లాడుతున్నాడు. తీసి కాస్తున్న ఎండ సూదులతో పొడిచినట్లు పొడుస్తూవుంది చేతులకు కట్టిన కట్లు పెనుగులాడుతూంటే కత్తిలో కోసినట్లు కోతలు పెడుతున్నాయి. అయినా కుంటేలుగాడు వదల లేదు పెనుగులాడి పెనుగులాడి తుదకెట్లో తెంపుకొన్నాడు

ఒళ్ళంతా వాతలు. ముంజేతులంతా రక్తమయం. ఆ ఎండ పొద్దుతో ఏడ్చి ఏడ్చి వరదడు గుక్కతిప్పుకోలేకుండా సొమ్మసిల్లి పడిపోయే వాడు ఇంతకాలం కడుపుకు కూడు పెట్టిన కత్తి చేజారిపోయింది!

అప్పుడు కూడా కుంటేలుగాడిట్లా కుమిలి కుమిలి యేడవలేదు!

"మా అయ్య కట్టెలుగొట్టే బతికినాడు. పాము వాత పడ్డాడు. మా అమ్మకూడా పొయ్యింది. నేనూ కట్టెలు కొట్టావుండా! నట్టింటికి నడిచొచ్చిన లచ్చింవి నాకు లేకుండా పొయ్యింది. పచ్చని సెట్టు కొట్టే బతుకులు పైకెక్క రాపంటూరు. నిజంవేనేంవో?"

కుంటేలుగాడి మనస్సులో చిత్రంగా మెదిలింది తలంపు.

ఆ రోజునుండి వాడు కత్తిపట్టలేదు!

అప్పుడు వాడిదృష్టి గవర్నమెంటోళ్లు తన తండ్రికిచ్చిన అయిదెకరాల పోరంబోకు నేల మీద పడింది. తన మాదిరి తన కొడుకు కట్టెలు కొట్టి బతకకూడదనుకొన్నాడు వారంలో నాలుగురోజులు కూలికిపోతున్నాడు ఆ కూలి డబ్బుల్లో అంతో యింతో మిగుల్చుకుంటున్నాడు. ఆ మిగిలింది తింటూ మిగతా మూడురోజులు తన పొలంలో చెట్టూ చేమాకొట్టి మిట్టాగట్టలో పోరాడుతున్నాడు.

నెలలు తిరగకముందే నేల దువ్విన తలలా దివ్యంగా తయారయింది. అందులో పంట పెట్టాల. పంట పెట్టాలంటే నీళ్ళు కావాల. నీళ్లు కావాలంటే బావి కావాల. బావి కావాలంటే దుడ్లు కావాల. అదే యిబ్బంది.

పోనీ, ఏదైనా మెట్టుపైరు వేద్దామంటే వానలు కురవాల. కుంటేలుగాడు నెలలు ఎరబడి చేపటోళ్ళ చదునుచేసిన భూమివైపు చూస్తాడు. అటు పైన ఆకాశంవైపు ఆశగా చూస్తాడు. ఎక్కడా మబ్బుతునక కనిపించదు. అట్లా చూచిచూచి వాని గుండెకరిగి నాలుగు కన్నీటిబొట్లు రాలుతున్నాయి కానీ, మేఘం మాత్రం కరగడంలేదు.

కట్టెలమ్మి బతుకుతున్నపుడు వాడికి చీకూ చింతలేదు. కట్టెలు తేవడం అమ్మడం తినడం. ఇప్పుడు తనకంటూ కాసింత ఆస్తి యేర్పడే సరికి అన్నీ ఆలోచనల్నే!-

"ఎట్లయినాసరే! బూవిలో బాయి తవ్వకోవల్ల. ఆ బాయికి కరెంటు మిసిను పెట్టుకోవల్ల. రేత్రింబొగుళ్లు ఆ పొలంలోనేపడి పొర్లాడల్ల. ఏడాదికి యిరుగార్లు పంట పెట్టాల. మూడంకణాల పూరిల్లయినా యేసుకోవాల. వరదడు దొర మాదిర కూసోని తినాల!"

ఇట్లా సాగిపోతున్న వాడి ఆలోచనలకు వత్తాసు పలికిందొక్క సంఘటన!

వాడకు పరుగు దూరంలో వున్న ఆ ఊరు ఆ పాయకట్టుకే తలకట్టు గ్రామం. ఆ పాయకట్టులో దాదాపు యిరవై పల్లెలున్నాయి. అన్నింటినీ కలిపి తలకట్టు గ్రామంలో ఒక హైస్కూలు నెలకొల్పినారు.

"ఇంట్లో తిని యీదుల్లో తిరిగి దానికంటే యిస్కూలికి పంపిస్తే రొండచ్చిరాలయినా వస్తాయిలే!" అన్న సద్బుద్ధితో ఆ పల్లీయులు పిల్లల్ని బడికి పంపుతున్నారు. 'రొండచ్చిరాలు' నేర్చుకొంటాడన్న ఆశతో మీరు పంపిస్తే 'ఆర

టీవీ....

సెల్వరాజ్

ప్పరమైనా మము నేర్పుతాములే అని అయ్యా వార్లు శ్రమిస్తున్నారు.

బడిలో ఏమీ నేర్చుకున్నా, నేర్చుకొనకపోయినా రాజకీయం నేర్పడం, నేర్చుకోవడంతప్పనిసరి. అందుకే ఆ మారుమూల గ్రామంలోని హైస్కూల్లో కూడా ఎన్నికల తేదీని ప్రకటించినారు హెడ్మాష్టర్. ఆ మాట చెవిని పడడంతో విద్యార్థుల హడావిడి అంతాయింతా కాదు. ప్రచారం ఒక ఉద్యమంగా ప్రారంభించినారు.

ఆ పల్లెల్లో ప్రచారసాధనాలు ముఖ్యంగా గోడలే !

ఏ యింటి గోడమీద పడితే ఆ యింటి గోడ మీద ఎన్నికల్లో నిలబడబోతున్న విద్యార్థులు స్థలాల్ని 'రిజర్వ్' చేసుకొంటున్నారు. ఆ 'రిజర్వ్' స్థానం తనదని తెలియచేయడానికి ఆ స్థలంలో ఒకమూల తనపేరు పొడి అక్షరాల్తో రాసకొంటున్నాడు.

ఆ ఎన్నికల్లో ఒక హరిజన విద్యార్థి కూడా పోటీ చేస్తున్నాడు. అందరిలాగే వాడుకూడా ఊర్లో గోడలమీద తన స్థానాన్ని రిజర్వ్ చేసుకొన్నాడు. నినాదాల్ని ఆచితూచి ఆలోచించిరాసుకోవాలి కదామరి?

అప్పటికే నాలుగు కాకుల్ని చేరదీసుకొని అవి అరచినపుడంతా బొరుగుల్లా జేబులోని చిల్లర దబ్బులు చల్లుతూ ప్రాసలు మీసాలు తిప్పే నినాదాల్ని గోడలమీదికెక్కించాలని రవి తేజము లరగరాజులా వెడలిన రెడ్డికొడుకు యింటిగోడ మీద హరిజనుడి రిజర్వేషన్లుచూచి ఆగ్రహోదగ్రుడైనాడు.

"ఈ నా కొడకల కేడచూసినా రిజర్వేషన్ కావాల్నా? చదువుకోవాలంటే రిజర్వేషన్ మళ్ళీ చదువుకుంటే ఉద్యోగాల్లో రిజర్వేషన్ ప్రమోషన్లలో రిజర్వేషన్. వయస్సుల్లో రిజర్వేషన్. కడకు మా గోడలమిందకూడా రిజర్వేషన్. ఉండే రిజర్వేషన్లు చాలుగనీ కొడుకులకు మన స్లోగన్సు రాయండ్రా రాయండి" రెడ్డికొడుకు ఆజ్ఞ.

ఆమాటకోసమే ఎదురుచూస్తూ వుండిన కాకులు గుంపుగా ఆ హరిజన విద్యార్థి మీదనే పడినంత తృప్తిగా గోడలమీద పడినాయి. కాళ్ళతో గీరతా ముక్కుతో పొడస్తా వాడి పొడి అక్షరాల పేరును పొడిచిపొడిచి తుడిచినాయి. అక్కడికి కాస్త శాంతించి, అప్పటికి ఆచోటు తమకు సొంతమైనట్లు భావించి తమ నినాదాల్ని అందంగా రాసుకొన్నాయి.

"ఇది న్యాయమా?" అని సవినయంగా అడిగినాడు హరిజనుడు.

"న్యాయమో అన్యాయమో? ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో పో! నీయబ్బతో కాకుంటే వాడెబ్బతో" అని అన్నారు. అనడమేకాదు నాలు గంటించినారు అడగడమే తప్పన్నట్లు.

హరిజన విద్యార్థి కిమ్మనకుండా తలవంచి తన్నులు తిన్నాడు. వంచిన తలెత్తకుండా ముందుకు నడిచినాడు. వికృతమైన నవ్వులు వీపును పొడుస్తున్నాయి.

వాడలో అడుగుబెట్టి వంచిన తలను పైకెత్తినాడా విద్యార్థి.

కుమిలుతున్న గుండెల్ని కుడిచేత్తో అదిమిపట్టుకొని ఎడమచేతిని పైకెత్తి ఆవేశాన్ని కంటిచూపుల్లో నిలిపి తనకు జరిగిన అన్యాయాన్ని గొంతెత్తి వివరించినాడు. ఇది తనకు కాదు తన కులానికే తీరని అవమానమన్నాడు ఈ అన్యాయాన్ని కలిసికట్టుగా ఎదుర్కొనకపోతే బతుకులే అన్యాయమైపోతాయని ఉసికొల్పినాడు.

నిద్ర !

నీకు లక్షసార్లు చెప్పాను, ఫైళ్ళు రాసేటప్పుడు నిద్రపోవద్దని..." అన్నాడు ఆఫీసరు అహో బలరావు.

"అబ్బే...ఫైలు రాసేటప్పుడు నిద్ర రావడం లేదండి; నవలలు చదువుతూంటే నిద్ర పట్టేస్తోంది" చెప్పాడు రమణయ్య.

—కె. నాగేశ్వరరావు (శివరాం)

పోటీ (ఆఫీసరు గుమస్తా'లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

పొయ్యి దగ్గర నిత్యం పడుకొనే పిల్లి ఎదురు తిరిగితే పులి అవుతుంది.

ఎన్నికల గొడవ దేవుడెరుగును కానీ, రెడ్డి కొడుక్కూ అతని అనుచరులకు హాస్పిటల్లో స్పెషల్ వార్డ్సులో మంచాలు మాత్రం దక్కినాయి 'కుయ్యో మొర్రో' అంటూ మొనగాళ్ళు మంచాలెక్కినారు. ఎక్కిన మంచాల్ని కనీసం నెలదాకా దిగకూడదని శల్యపరీక్ష జరిపిన డాక్టరు సెలవిచ్చినాడు.

రెడ్డి కొడుకు పడకమీదపడితే రెడ్డిగారు ఈడెగిరి అడ పడ్డాడు. అక్కడనుండి ఎగిరి వాడమీద పడబోయినాడు. అయితే అతని శ్రేయోభిలాషులు తలాఒక్కచెయ్యేసి ఎగరనీకుండా పట్టుకొన్నారు. ఆ ఎగురుడు గసతో రెడ్డి వెనక్కూ ముందుకు ఊగుతూంటే.

"అయ్యా రెడ్డిగారూ! మామాట కొంచెం వినండి. ప్రస్తుత పరిస్థితుల్లో వాండ్లు ముండ్లు. మనం ఆరిటాకులం. ఏది దేనిమీద పడినా చినిగేది మాత్రం ఆరిటాకే అందుకని చేతులు కట్టుకొని సహించమని చెప్పడం లేదు ప్రతీకారం జరగాల్సిందే. అయితే ప్రత్యక్షంగా మాత్రం కాదు" అని సలహాకూడా యిచ్చినారు.

ఫలితంగా ఒకనాడు సందకాడవాడలో గుడిసెలంటుకొన్నాయ్.

ఆ రోజు తూర్పుగాలి తోలింది. అందువల్ల వాడలో తూర్పువైపున యిండ్లన్నీ కాలిపోయినాయి. అదృష్టవశాత్తు పడమటివైపు యిండ్లన్నీ కాలిపోకుండా మిగిలినాయి.

ఈ పుణ్య కార్యం కాస్త గ్రామపెద్దల చేతుల మీదుగా జరిగిందేననీ, తమకు జరిగిన అన్యాయాన్ని విచారించి తగు న్యాయం చేకూర్చమని హరిజనులు ప్రభుత్వానికి నివేదించుకొన్నారు.

సిగ్గు

పరీక్ష తప్పాడు ప్రసాద్.

"ఎన్నిసార్లు పరీక్షపోయినా నీకు సిగ్గు లేదురా; వాళ్ళ నాధ చూడు; ఫస్ట్‌క్లాసులో పాసయింది" అన్నాడు తండ్రి గోపాలరావు.

"మరి పాసయినా నన్ను చూసి సిగ్గుపడు టందేమిటి?" అన్నాడు ప్రసాద్.

-కొమ్మినేని (గుంటూరు)

హుటాహుటిగా జీపులు వచ్చినాయి. కార్లు వచ్చినాయి. జీపుల్లో కార్లల్లో ఆఫీసర్లు వాళ్ళ మంది మార్బలం వచ్చినారు. హడావిడిగా అటుయిటు తిరిగినారు. కాలిపోయిన యిండ్లను చూచి కంటతడిపెట్టినంత పని చేసినారు. 'అయ్యో! పాపం!!' అని సానుభూతి ప్రకటించినారు. ఆ తరువాత విచారణ ప్రారంభించినారు.

తీగ కదిలిస్తే డొంకంతా కదిలినట్టు పిల్లవాళ్ళ జగడం పెద్దవాళ్ళవరకు వెళ్ళిందని తేలింది. హరిజనులకు జరిగింది అన్యాయమే అని రుజువయింది. అందుకే కలెక్టరుగారు తక్షణ కర్తవ్యంగా అగ్ని బాధితులైన ప్రతి కుటుంబానికి అయిదు వేల రూపాయలు స్వయంగా అందజేస్తున్నారు.

కుంటేలుగాడి గుడిసె వాడకు చివరగా వడమటి దిశలో ఉంది. అది కాలిపోలేదు. వాడికి అయిదు వేల రూపాయలు రాలేదు.

అప్పుడు కూడా కుంటేలుగాడు ఏడవలేదు కానీ కుళ్ళికుళ్ళి ఛస్తున్నాడు!

"అయ్యో! నా గుడిసె కాలిపొయ్యుంటే.... నాకూ అయిదు వేలు వచ్చుండే...నా బావిలో బాయి తవ్వుకోనుందును, బాయికి మిసిను పెట్టుకోనుందును. ఆ మిసిను పాతాళ గంగను పైకెత్తి పోస్తావుంటే సూసినోళ్ళ కండ్లు పగిలిపొయ్యేటట్టు పైరెక్కించి వుందును. గుడిసె పెరికి పారేసి మూడంకణాల పూరిల్లేసుకోనుందును. నా కరమగాలి గుడిసె కాలిపోకుండా పోయనే!

కుంటేలుగాడు కుళ్ళికుళ్ళి ఛస్తున్నాడు!

పొలంలో నిలబడతాడు. పొలమంతా కలయ చూస్తాడు. ఆ తరువాత దూరంగా కనబడే తన గుడిసె వైపు చూస్తాడు. 'అయ్యో! అదీ కాలిపోలేదే!" అని బాధపడతాడు.

గుడిసె ముందు నిలబడతాడు. పక్కన నిలవుండే కొడుకును చూస్తాడు. ఆ తరువాత సమాపు మేరలో వున్న పొలాన్ని చూస్తాడు. కలా గుడిసె వైపు చూస్తాడు. 'అయ్యో! అదీ కాలిపోలేదే!' అని అంగలారుస్తాడు.

నిలిచిన చోట నిలబడలేక కూర్చున్నచోట కూర్చోలేక కాలుగాలిన పిల్లిలా తిరగతావుంటే ఒక్కసారిగా కుంటేలుగాడికొక ఆలోచన తట్టింది. ఆలోచనలో వాడెగిరి గంతేసినాడు.

ఆ రోజు కుంటేలుగాడు కూలికిపోలేదు. పోనీ, తన పొలంలో పనికంటే-దానికీ పోలేదు. గుడిసెలోనే కూర్చున్నాడు. వాడిలోవాడు తలుచుకొని తలుచుకొని నవ్వుతున్నాడు. వాడి ఆనందానికి అంతులేదు. ఆ ఆనందంలో గుడిసెంట్లో నుంచి బయటికి, బయటినుండి గుడిసెంట్లోకి తిరుగుతూనే వున్నాడు. 'ఎందుకు నాయినా! తలపోస్తు పనికి పోలేదే' అని అడిగిన కొడుకును ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు. ముద్దులతో ముంచెత్తినాడు. బువ్వగాడికేమీ తోచకుండా మిడిగుడ్లు వెళ్ళ, వాడి చేతిలో ఒక పది పైసలబిళ్ళ పెట్టి 'ఏమైనా కొనుక్కొని అనుకోపో నాయినా!' అంటూ పంపించినాడు.

మనిషిలో ఆతురత హెచ్చినపుడు కాలం మెల్లిగా నడుస్తున్నట్లుతోస్తుందేమో?

వాడి పాలిటికి క్షణమొక యుగంగా గడుస్తూ ఉంది. ఓర్చుకోలేకపోతున్నాడు. గంటకొకసారి గుడిసె బయటికి వచ్చినపుడు పొద్దు వంక అసహనంగా చూస్తున్నాడు.

వాడి పోరుపడలేక పొద్దు నడిమిట్టకొచ్చింది.

వాడలో అందరివీ కూలి బతుకులు. అంచేత ముసలీముతకా, పిల్లాజెల్లా మినహాయిస్తే మనిషిమాత్రుడూ మెదలడంలేదు. ఆ ఎండపూట ముసలీముతకా ఏ మూలల్లోనో ముడుక్కొన్నారు. పిల్లలు వాళ్ళ ఆటపాటల్లో వాళ్ళున్నారు. కుంటేలుగాడికి అదననుకొన్నాడు. దొంతికుండలు అదరాబాదరా దించినాడు. అడుగు కడవలో దాచిపెట్టిన రూపాయి బిళ్ళల్ని మొలసంచిలో వేసుకొని మొలకు చుట్టుకొన్నాడు ఒక్క క్షణం చిలుక్కు తగిలించిన చిక్కాన్ని చూచినాడు. దారాలు సడలొదల్ని మంచాన్ని చూచినాడు. భారంగా నిట్టూర్చినాడు. చరచరా బయటికి నడిచినాడు. చుట్టూ కలయ చూచినాడు పురుగు మెదలడంలేదు.

చేతిలో అగ్గిపెట్టెను చూచినాడు. సన్నగా నవ్వుకొన్నాడు. అగ్గిపెట్టె తీసి ఒక్క పుల్లచేతికందుకొన్నాడు. ఆ పుల్లను గీచినాడు. మండుతున్న ఆ పుల్లవైపు ఒక్క క్షణం మనసుపెట్టి చూచినాడు. అట్లానే గుడిసెకంటించినాడు. ఎండబోద. అంటించడమే తరువాయి, అంటుకొనింది. కుంటేలుగాడు ఒక్క లగువులో పరుగెత్తినాడు.

ఊరి ముందర చింతతోపులో ఒక చెట్టు మాటున నిలబడుకొన్నాడు. కాలుతున్న గుడిసె వైపు ఆశగా చూస్తున్నాడు.

గుడిసె బాగా అంటుకొనింది. వాడి మొగం విప్పారింది.

మెల్లగా గాలి ఆరంభమయింది. చుట్టుపక్కల యిండ్లు అంటుకొంటున్నాయి. వాడు ఆనందంగా నవ్వుతున్నాడు.

ఉన్నట్లుండి గాలి ఉధృతించి మన్నించి కొట్టడాని ప్రారంభించింది. ఇండ్లపై కప్పులు తెట్టెలు తెట్టెగా లేచి పడుతున్నాయి. వాడంతా అంటుకొనింది.

'అయ్యయ్యో! ఊరోళ్ళయిండ్లు కూడా

అదృష్టం

-మల్లిక్



అంటుకుంటున్నాయే! ఎట్లబ్బా! మల్లా ఒకసారి వాళ్ళకంతా అయిదు వేలొచ్చేస్తాయే? పోసిలే నా పేర్చెప్పుకొని తింటార్లే నాయాండ్లు!"

ఒక్క క్షణం అసూయపడినా కుందేలుగా ఆనందానికి అవధులులేవు

మంచి ఎండతిప్పించి మళ్ళింది కొడుతున్న గాలి. భగభగ మంటలులేస్తున్నాయి ఆ మంటల్లో నుండి కారు మేఘాల్లా పొగ మేఘాల్లో మెరుపుల్లాగా పొగలో మంటలు. వాడలోని ముసలీ ముతకా, పిల్లాజెల్లా హాహాకారాలుచేస్తూ దిక్కు కొకరుగా పరుగెత్తుతున్నారు. గూటానికి కట్టుబడ్డ గొడ్లు 'అంబా! అంబా!' అని అరుస్తూ గుంజులాడుకొంటున్నాయి తెంపుకొన్న గొండ్లు తోకలు పైకెత్తి పరుగిడుతున్నాయి. గంపల కింద మూసి పెట్టిన కోళ్ళు ఆ సెగకే మాడిమసి అవుతున్నాయి ఫెళఫెళా ఫెళఫెళా వెదురువాసాలు పగులుతున్నాయి. మంటలు నాల్కలు చాస్తూ పైకెగురుతున్నాయి

కుందేలుగాడికివన్నీ కన్పించడమేలేదు వాడి ఆనందంవాకిడి వాడిప్పుడు పుత్ర కామేష్టియాగాన్ని నిర్వహించిన దశరధుడు దశరధుడికి యజ్ఞ పురుషుడు అమృతభాండాన్ని అందించినాడు ఆ మంటల్లోనుండి చిరునవ్వుల్తో నడిచి వస్తున్న కలెక్టరు కుందేలుగాడికి అయిదువేలు అందిస్తున్నాడు

ఆ అయిదువేలతో పొలంలో బావి. బావిలో నీరు. ఆ జలను పైకెత్తిపోస్తూ కరంటు మిషన్. న్నుల పండువుగా పంట. కాలుమీంద కాలేసుకొని తింటూ కూర్చున్న కొడుకు

తృప్తిగా నవ్వుకొన్నాడు కుందేలుగాడు!

గాలి ఉధృతమయింది. ఇండ్లపైకప్పులు తట్టెలుతట్టెలుగా లేచి, పొగలెగినంత దూరం పోయి, పడుతున్నాయి. కుందేలుగాడి ఆశలు వాటితో పోటీ పడుతున్నాయి.

నాన్న కోసం ఎక్కడెక్కడ వెదికినాడో? ఏమో? వరదుడు చింతతోపులో కనిపించేసరికి నాన్నా!' అని అరుస్తూ పరుగెత్తుకొని వస్తున్నాడు

కొడుకుకంట పడేసరికి వాడి వొళ్ళు పరవశించింది 'రారా! నాయనా! రా!' అంటూ రెండు చేతులు చాపుతున్నాడు వాడి భవిష్యత్తు మీద మ్మటి కలలతో కాలు కదపలేకపోతున్నాడు వరదుడు మాత్రం 'నాన్నా! నాన్నా!' అంటూ పరుగు మీద వస్తూనే ఉన్నాడు

ఇద్దరి మధ్య పదిబారలదూరం. ఆ పదిబారల దూరం పరుగెత్తితే-బిడ్డ తండ్రి చేతుల్లో బిడ్డ భవిష్యత్తు తండ్రి ఊహల్లో అంతలో కేవచ్చి పడింది. ఎట్లా వచ్చిందో? ఇటు బారెడు అటు బారెడుతట్టె. భగభగ మండుతున్నతట్టె. నిగనిగ లాడుతున్నతట్టె సరిగ్గావచ్చి వరదుడి నెత్తి మీదన్నే పడింది

"నాన్నా "అనిఒక్కగావుకేక పెట్టాడువరదుడు.

"వరదా !" అని ఒక్క అరుపు అరిచినాడు కుందేలుగాడు

ఇంకెక్కడి వరదుడు? బండకింద పడిన ఎలుకపిల్లలా కణకణలాడుతున్న అగ్ని కణాల్తో కలిసిపోతున్నాడు.

"ఒక్క రోజు కుండీదయితే అయింది. ఘుణుకుంటిది గాదులే!" అని తృప్తిపడింది దేవి. అయితే ఆమనసేకుండీదయింది స్వార్థంతో. ఆకాశానికెగురుదామనుకొని అధఃపాతాళంలో పడిపోయింది !

పాపం ! కుందేలుగాడు ! తన గుడిసె కాలిపోలేదే? తనకూ అయిదువేలు రాలేదే? అని కుమిలికుమిలి చచ్చిన కుందేలుగాడు చేతికొచ్చి కొడుకు శవంకోసం కుమిలికుమిలి ఏడుస్తున్నాడు ! ❋

రు. 40,000 విలువ చేసే బహుమతులు గెలవండి
ఏవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీ



1వ బహుమతి టి.వి. లేదా రూ. 2,5)/-నగదు.
2వ బహుమతి టేప్ రికార్డర్ లేదా రూ 1000/-నగదు
3వ బహుమతి 100 ఏవన్ బహు ... 240/-...
లేదా 2 బ్యాండ్ ట్రాన్సిస్టర్ రు. 16 .
ఇది అమ్మకాల ప్రోత్సాహక పథకం. ... ఏవన్ మిక్సర్ ...
...చేయడమే దీని ధ్యేయం.

... క్రింది మూడు లైనులలో మేము ... నుంచి 19 వరకు అంకెల... మొత్తం ... ఉపయోగించాము.

... వదిహేను వదహారు
... వదిహేను వదకొండు
... వదమూడు వద్దెనిమిది

పూర్తి చేయవలసినది :-
అదే విధంగా పూర్తి ... వరకు అంకెలను మూడు లైనులలో, ఎటు వైపు నుంచి కూడినా ... వచ్చే విధంగా ఉపయోగించవచ్చును. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

... నిబంధనలు, షరతులు : ... ఒక ఎంట్రీ మాత్రమే ... పోస్ట్ కార్డు ... ఎంట్రీ పంపించవచ్చును ... బహుమతి ... విజేతలకు తెలియబరుస్తారు ... ఎంట్రీని 15 రోజుల్లోగా పంపించండి ... ఇంగ్లీషులో లేదా హిందీలో మాత్రమే వ్రాయండి



B.S. ENTERPRISES (TLG)
C-5 New Govindpura, Delhi-51